


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



# నేడు కొలువుతీరనున్న కొత్త గ్రామపంచాయతీ పాలకవర్గం

**నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న సర్పంచ్ వార్డు సభ్యులు**
**గ్రామపంచాయతీలకు 20 నెలలుగా నిలిచిన కేంద్రం నిధులు**

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్, వార్డు మెంబర్లు నేడు 22న ప్రమాణస్వీకారం చేసి, పదవి బాధ్యతలు చేపట్టనున్నారు.ప్రమాణ స్వీకారం కోసం ఆయా గ్రామాల నూతన సర్పంచులు, అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.ఇప్పటివరకు గ్రామాలలో కార్యదర్శులు, ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ పరిపాలన కొనసాగుతుంది.గ్రామ పాలకవర్గం ఎన్నిక కావడంతో ప్రత్యేక పరిపాలన కాలం ముగియనుంది.పదవీ ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి ఐదేళ్లపాటు సర్పంచ్, వార్డ్ మెంబర్లు పదవిలో కొనసాగనున్నారు.గ్రామపంచాయతీ పాలక వర్గ ప్రమాణ స్వీకారం కోసం కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులు సర్పంచులు భారీ ఏర్పాట్లు చేసుకుంటున్నారు.పార్టీల మద్దతుతో గెలిచి సర్పంచులు తమ నేతలను ఆహ్వానించి ప్రమాణ స్వీకారం చేయించుకునేందుకు సిద్ధమవుతున్నారు.ప్రమాణ స్వీకారం రోజున భారీ స్థాయిలో కార్యక్రమాలు చేపట్టేందుకు గ్రామాలలో ర్యాలీలు నిర్వహించడంతోపాటు సంబరాలు చేసుకునేందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు.గడిచిన 20 నెలలుగా పాలకవర్గం లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి పంచాయతీలకు వచ్చే నిధులు విడుదల కాలేదు.అయినప్పటికీ పంచాయితీలకు కేవలం రాష్ట్ర నిధులే వచ్చాయి. పాలకవర్గాలు కొలువు దీరగానే కేంద్రం నుంచి పంచాయతీలకు రావలసిన ఆర్థిక సంఘం నిధులు ఒకేసారి రానున్నాయి.ఈ నిధుల కోసం సర్పంచులు ఎదురుచూస్తున్నారు పాత బకాయిలు చెల్లించి, కొత్త పనులు చేపట్టడానికి ఈ నిధులు వినియోగించుకోనున్నారు.నిధులను ఒకేసారి విడుదల కావడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పల్లెల అభివృద్ధి



**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పల్లెల అభివృద్ధి సాధ్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం రోజున ఆయన నివాసంలో ప్రజా సేవకు ఆకర్షితులై కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామ నూతనంగా ఎన్నికైన స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ గోపాల్ మరియు వార్డు సభ్యులు శ్రీనివాస్, రాజు లతో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం పెద్దపల్లి జిల్లా జాగృతి జిల్లా నాయకులు మరియు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ గూడెపు కిరణ్ బిఆర్ఎస్‌ను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రెండేళ్ల వ్యవధిలో పెద్దపల్లి నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, బడుగు బలహీన వర్గాలకు తమ ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని పార్టీలో చేరిన నాయకులు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి రైల్వే స్టేషన్ పునర్నిర్మాణం



**అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్**

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ ను పునర్నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో ఒకరోజు దీక్ష నిర్వహించారు. మండల కేంద్రంలోని సంఘ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు రైల్వే అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ.. నైజాం కాలం నుంచి ఎడపల్లిలో రైల్వే స్టేషన్ అందుబాటులో ఉండేదని గుర్తు చేశారు. గతంలో పట్టాల మార్పిడి పనుల పేరుతో నెల రోజులు రైళ్లు నిలిపివేస్తున్నామని చెప్పిన అధికారులు, ఆ తరువాత శాశ్వతంగా స్టేషన్‌ను ఎత్తివేసి ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఎడపల్లితో పాటు అంబం, ఏఆర్పి, రాంపల్లి, మంగళపాడ్, ధర్మారం వంటి అనేక గ్రామాలకు ఈ స్టేషన్ ఎంతో కీలకమని, ఇక్కడి నుంచి మహారాష్ట్ర, హైదరాబాద్, పెద్దపల్లి, కాచిగూడ, తిరుపతి వంటి ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు స్టేషన్ లేకపోవడం పెద్ద శాపంగా మారిందన్నారు. గతంలో ఎమ్మార్వో, ఆర్డీవో ద్వారా వినతి పత్రాలు అందచేసిన, దీక్షలు చేసిన రైల్వే అధికారులు స్పందించకపోవడం దారుణమని ధ్వజమెత్తారు. హైవే రోడ్డుకు అతి సమీపంలో ఉన్న ఈ స్టేషన్‌ను ఆధునిక వసతులతో పునర్నిర్మించాలని నాయకులు డిమాండ్ చేశారు. నిజామాబాద్ ఎంపీ ప్రత్యేక చొరవ చూపాలని, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఈ సమస్యపై స్పందించాలని కోరారు. ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకుడు పుట్టి నడిపి నాగన్న, డివిజన్ నాయకులు శ్రీపతి మల్లేశు, కాష రవి, సుదర్శన్, కొండ్రా లక్ష్మణ్, సిద్ధ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లురద్దు

**ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్**



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆసిఫాబాద్‌లోని ఎస్టియు భవన్‌లో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు టి. దివాకర్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. కేంద్రంలోని నరేంద్ర మోదీప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని కోరారు. అలాగే జాతీయ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి, నిధుల కోత లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆర్టిసిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, సింగరేణి ఆవిర్భావ వేడుకలను గతంలో మాదిరిగానే వైభవంగా జరపాలని పేర్కొన్నారు. సివిల్ సప్లై హమాలీలకు క్వింటాల్‌కు 40 రూపాయల చొప్పున రేట్లు పెంచి, వారిని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, మెడికల్, ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు, పిఆర్సి బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు పిడుగు శంకర్, సుధాకర్, దత్తు, తిరుపతి, నగేష్, శ్రీనివాస్, దొందే రావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసు ఛేదించిన పోలీసులు

### ఐదుగురు నిందితుల అరెస్ట్



**ప్రజాపక్షం/కరీంనగర్:**రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గాదె అంజయ్య (36) అను మానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించారు. అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడనే కారణంతో తండ్రి, భార్యే సుపారీ ఇచ్చి అంజయ్యను హత్య చేయించినట్లు విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు. ఈ దారుణానికి పాల్పడిన ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కరీంనగర్ లో విలేకర్ల సమావేశంలో కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ వివరాలను వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం.. లక్ష్మీపూర్ నివాసి గాదె లచ్చయ్య (63) తన కోడలు శిరీషతో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడు. 2017లో ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లిన అంజయ్య, 2019లో తిరిగి వచ్చిన తర్వాత తండ్రి, భార్యల మధ్య ఉన్న సంబంధాన్ని చూసి వారిని మందలించాడు. దీనితో తమ సాన్నిహిత్యానికి అడ్డుగా ఉన్న అంజయ్యను వదిలించుకోవాలని తండ్రి, భార్య పథకం వేశారు. నేరుగా చంపితే అనుమానం వస్తుందని భావించిన లచ్చయ్య, అదే గ్రామానికి చెందిన కొలిపాక రవి సహాయంతో సుపారీ గ్యాంగ్‌ను సంప్రదించాడు. రవి తన బంధువైన ఉప్పరపల్లి కోటేశ్వర్, అతని స్నేహితుడు మహమ్మద్ అబ్రార్‌లకు అంజయ్యను చంపేందుకు రూ.3 లక్షల ఒప్పందం కుదుర్చుకున్నాడు. అంజయ్యతో స్నేహం పెంచుకున్న కోటేశ్వర్, అబ్రార్‌లు గత కొన్ని రోజులుగా అతనితో కలిసి మద్యం సేవించేవారు. ఈ నెల 02వ తేదీన మద్యం తాగుదామని అంజయ్యను ఊరి చివర కెనాల్ సమీపంలోకి పిలిచి అక్కడ అతనికి అమితంగా మద్యం తాగించి, మత్తులోకి జారుకున్న తర్వాత కోటేశ్వర్ గొంతు నులమగా, అబ్రార్ చేతులు పట్టుకుని అంజయ్యను హతమార్చారు. నిందితుడు రవి దగ్గరుండి ఈ విషయాన్ని లచ్చయ్యకు చేరవేశాడు. సాక్ష్యాలను మరుగుపరచడానికి చీకటి పడిన తర్వాత మృతదేహాన్ని డి8 కెనాల్‌లోకి తోసేశారు. డిసెంబర్ 5న కాలువలో శవం దొరకడంతో, ప్రమాదవశాత్తు పడి చనిపోయాడని నమ్మించేందుకు నిందితులు ప్రయత్నించారని, పోలీసుల లోతైన విచారణలో లచ్చయ్య, శిరీషల ప్రవర్తనపై అనుమానం రావడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు నిజం బయటపడిందని ఏసిపి తెలిపారు. అరెస్టైన వారిలో గాదె లచ్చయ్య (63) (మృతుడి తండ్రి), గాదె శిరీష (32) (మృతుడి భార్య), ఉప్పరపల్లి కోటేశ్వర్(31) (సుపారీ హంతకుడు), మహమ్మద్ అబ్రార్ (23) (సుపారీ హంతకుడు), కొలిపాక రవి (55)(మధ్యవర్తి), నేరానికి ఉపయోగించిన ఫోన్లు మరియు బైక్ (TS02L1 367),నిందితుల వద్ద నుండి సుమారు రూ. 40,000 నగదును (మిగతా మొత్తం రికవరీ చేయాల్సి ఉంది) స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి తెలిపారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి హుజురాబాద్ ప్రజల పక్షాన కొట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలును నిత్యం నిలదీస్తూ ప్రజాగొంతుకగా నిలుస్తున్నారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ఇటు నియోజకవర్గంలో అట అసెంబ్లీ వేదికగా పోరాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని, ఆయన నూరేళ్లు ఆయురారోగ్యాలతో రానున్న రోజుల్లో గొప్ప పదవులు పొందాలని ఆకాంక్షించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ జేకె, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సరిగొమ్ముల వెంకటేష్, రేణికుంట్ల తారక్, జవ్వాజి అనిల్, ఒద్దుల ప్రశాంత్, మహంకాళి రాజు, జవ్వాజి చిరంజీవి, జవ్వాజి రాజు, నాగపురి సంపత్, పుట్టరాజు, బొమ్మిడి జితేందర్, అశోక్ గౌడ్ తదితరులున్నారు.

## అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మహాగ్రంథం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్,సిరికొండ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నామస్మరణ,కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన గొల్లపెల్లి సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ గురిజాల బుచ్చిరెడ్డి,ముఖ్య అతిథులుగా పాల్గొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు .అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలని మండల కేంద్రంలో ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు.కార్యక్రమానికి విచ్చేసిన సభ్యులతో భారత రాజ్యాంగ పీఠికను సభ్యులందరి చేత చదివి వినిపించారు . అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ గురిజాల బుచ్చిరెడ్డి, కార్యవర్గ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ నీరజ,సతీష్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గొప్ప వ్యక్తి మానవాళికి నిస్వార్థంగా సామాజిక మార్పు కోసం కృషి చేసిన మహనీయుడు న్యాయం సమాజ శ్రేయస్సు కోసం పనిచేసిశారు. ఈరోజు బి.ఆర్ అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమంలో మీ అందరితో కలిసి పాలు పంచుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు . అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగని గౌరవిస్తూ ముందుకు సాగుతానని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ నీరజ,సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ గురిజాల బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు జిల్లా వికలాంగుల సంఘం ఉపాధ్యక్షులు తాండ్ర రాజయ్య,నక్క విజయ్,చిర్ర దిలీప్ నాయవాది, బాంబ్ షేప్ జిల్లా అధ్యక్షుడు రేవల్ల రవీందర్, శాలివాహన కుమ్మరి సంఘం అధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్,వేల్పుల రాజేష్, సిరికొండ తిరుపతి,అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో కొలువుదీరిన శ్రీ మల్లికార్జున (దొంగ మల్లన్న ) స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి .ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛరణల నడుమ పూర్ణకుంభంతో ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు .అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .స్వామివారికి నిలువెత్తు బంగారం( బెల్లం )తులాభారం వేసి భక్తులకు పంచిపెట్టారు .వారి వెంట ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్ ,ఫౌండర్ ట్రస్టీ కొండూరి శాంతయ్య, ఆలయ ఇఓ ముద్దం విక్రమ్ ,ఆలయ పూజారి రాజేందర్ ,ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాపై విశ్వాసం ఉంచినందుకు కొండూరికి ధన్యుడిని

### సింగిల్విండో గుండారపుకృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మాపై విశ్వాసం ఉంచినందుకు నాఫ్కాబ్ చైర్మెన్ కొండూరి రవీందర్‌రావుకి మండల ప్రాథమిక సహకార సంఘం అద్యక్షులు గుండారపుకృష్ణారెడ్డి తన పదవీ కాలం ముగుస్తుండంతో ప్రెస్‌క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.ఆదివారం ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి పెద్ద మనసుతో సింగిల్విండోగా ఎల్లారెడ్డిపేట మండలంలో చైర్మన్‌గా బాధ్యతలను అప్పచెప్పి ఐదున్నర సంవత్సరాలుగా ప్రజలకు సేవచేసె భాగ్యం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని ఫాక్స్‌చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు.కేంద్ర సహకార సంఘం అద్యక్షులు బాధ్యతలు అప్పచెప్పినందుకు ముప్పైకోట్లతో రైతులకు ఋణాలు అందచేశానని దీర్ఘకాలిక,స్వల్ప ఋణాలు అందించామన్నారు.అందేకాకుండా పెట్రోల్, డిజిల్‌బంక్‌ను ఏర్పాటు చేసి రాష్ట్రంలోనే అయిదో స్థానంలో నిలిపారన్నారు.యూరియాను రైతులకు అందించే విధంగా సమర్థవంతంగా పనిచేశామన్నారు,కార్యక్రమంలో సహ డైరక్టర్లు వెంట ఉన్నారు.

## తిరుపతిని అభినందించిన బండి సంజయ్



**ప్రజాపక్షం/ధర్మపురి :** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కమలాపూర్ గ్రామ సర్పంచిగా ఎన్నికైన ధర్మపురి మండల బిజెపి అధ్యక్షుడు కుమ్మరి తిరుపతిని కేంద్ర మంత్రి బండి సంజయ్ శాలువతో సన్మానించి అభినందించారు. ఆదివారం కరీంనగర్ లోని కేంద్రమంత్రి నివాసంలో బండి సంజయ్ ను కమలాపూర్ గ్రామ పంచాయతీ నూతన కార్యవర్గం సభ్యులు కలిసారు.ప్రజలు వుంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని,గ్రామాభివృద్ధి కి పాటుపడాలని బండి సంజయ్ ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ నేత నల్లబెల్లి సృజన్ రెడ్డి,శంకర్ యువకులు ఉన్నారు.

## నూతన ఎన్నికైన సర్పంచ్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :**ఓదెల మండలలో గోపరపల్లి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రవి యాదవ్ ను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఆదివారం రోజున తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నరేష్ యాదవ్,మల్లయ్యా,b. కుమార్,ప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అభిమానానికి కృతజ్ఞతలు

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :**ఇటీవలే జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పైసలు ఆశించకుండా ఓటేసి ఆదరించిన జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం గ్రామ ప్రజలకు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు కంతి రమేష్, పిట్టల వంశీలు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలను తెలిపారు.ఆదివారం ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయతీ అవరణలో ఓడిపోయిన అభ్యర్థులు కంతి రమేష్, పిట్టల వంశీలకు గ్రామ యువత శాలువాలు కప్పి సన్మానం చేశారు. ప్రజా లకు సేవ చేసేందుకు గ్రామ సర్పంచ్ గా పోటీ చేసి ప్రజా ఆదరణ పొందిన వీరు పోలింగ్ అయిన ఓట్లలో ఇద్దరికీ కలిపి 27,04 ఓట్లను సాధించటం గొప్ప విశయం అని,ఓటుకు నోటు ఆశించకుండా ప్రజల మద్దతు లభించటం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు.ప్రజలు మాకు స్వచందంగ మద్దతు ఇచ్చి మాకు మంచి ప్రతిపక్ష పాత్రను ఇవ్వడం స్వాగతిస్తున్నామని, సమస్యలు ఏవైనా ఉంటే మా వంతు తప్పక కృషి చేస్తామన్నారు.ఎన్నికల్లో గెలుపు ఓటమి లు సహజం అని ఓడిపోయినంత మాత్రాన ప్రజలకు సేవ చేయడం మా కర్తవ్యం గా భావిస్తామని తెలిపారు. అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువత పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం శివారులోని ఆదివారం ధర్మారం స్వామి వద్ద గల వెంకటేశ్వర స్వామి కళ్యాణమంటపంలో ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ధ్యాన శిబిరంలో విచ్, ధ్యాన్ మగ్నో ఓషో ద్యాన పద్ధతులను పరిచయం చేస్తూ ఒక రోజు ధ్యాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ ధ్యాన శిబిరంలో వివిధ ప్రాంతాలకు చెందిన120 మంది పాల్గొనట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రతిరోజు ధ్యానం చేయడం వల్ల ఇంద్రియాల నిగ్రహ శక్తిని అదుపులో ఉంచుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో నేమూరి సత్యనారాయణ, బద్దం గోపి, జేడీ సుమన్, జంగిలి అశోక్, కాటిపల్లి గంగారెడ్డి, నగేష్, నాంపల్లి రమేష్, జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య

**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రేమించిన అమ్మాయి పెళ్లికి నిరాకరిస్తున్నదనే బాధతో ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ధర్మపురి మండలం రామయ్యపల్లె లో చోటుచేసుకుంది. ధర్మపురి ఎస్ఐ జి.మహేశ్ కథనం ప్రకారం రామయ్యపల్లె గ్రామానికి చెందిన కాళ్ళ నవీన్ రెండేళ్ల క్రితం ఉపాధి కోసం దుబాయి వెళ్లి ఇటీవలే తిరిగి వచ్చాడు. కొన్నిరోజులు హైదరాబాద్ లో డ్రైవర్ గా పని చేసి పది రోజుల క్రితం స్వగ్రామం రామయ్యపల్లె కు వచ్చి ఇంటి వద్ద ఉంటున్నాడు.నవీన్ అదే గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమించాడు.పెళ్లి చేసుకోవడానికి ఆ అమ్మాయి నిరకరిస్తున్నదని చెప్పుకుని బాధపడ్డాడు.ఈ క్రమంలో శనివారం రాత్రి ఇంట్లో ఎవరూలేని సమయంలో దూలానికి చీరతో ఉరివేసుకుని బలన్మరణానికి పాల్పడ్డాడు.మృతుడి తల్లి కరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.

# కొలువుదీరనున్న సర్పంచుల పాలన




ప్రజాపక్షం/ఎడపల్లి: చాలాకాలంగా ఎదురుచూసు న్న పల్లె పాలనలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసి, నేటి నుంచి నూతన సర్పంచులు, వార్డు సభ్యులు బాధ్యత లు స్వీకరిస్తున్నారు. గ్రామాల్లో ప్రజాస్వామ్య పండుగ వాతావరణం నెలకొంది. ప్రత్యేక అధికారుల పాలన ముగిసి, ఎన్నికైన ప్రజాప్రతినిధుల చేతుల్లోకి అధికా రం రావడంతో గ్రామాల దశ మారుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఘనంగా ప్రమాణ స్వీకారాలు అన్ని గ్రామ పంచాయతీల్లో కొత్త పాలకవ ర్గాల ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు ఏర్పాటు పూర్త య్యాయి. నేటి ఉదయం నిర్ణీత ముహూర్తానికి సర్పం చులు, వార్డు సభ్యులు పదవీ బాధ్యతలు చేపట్టను న్నారు. గ్రామ సచివాలయాలు, పంచాయతీ కార్యాల యాలు తోరణాలు, పూలతో ముస్తాబయ్యాయి. ఈ సందర్భంగా గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలు, సన్మాన కార్యక్రమాలతో సందడి నెలకొననుంది.గత కొంతకాలంగా సర్పంచులు లేక గ్రామాల్లో అనేక సమ స్యలు పేరుకుపోయాయి. అలాగే చాలా గ్రామాల్లో నెలకొన్న చీకట్లను తొలగిస్తూ, వీధి దీపాల నిర్వహ ణను మెరుగు పర్చడం తక్షణ ప్రాధాన్యతగా ఉంది. అంతేగాకుండా సీసీ రోడ్ల నిర్మాణం, మురుగునీటి వ్యవస్థ మెరుగుదల వంటి మౌలిక సదుపాయాల కల్ప నకు నిధులు మంజూరుపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. దీంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చూడటంలో సర్పంచుల పాత్ర కీలకం కానుంది.కొత్తగా ఎన్నికైన సర్పంచులకు నిధుల సమీకరణ, పెండింగ్ బిల్లుల చెల్లింపు వంటి సవాళ్లు ఉన్నప్పటికీ గ్రామ అభివృద్ధి కోసం వారు ఉత్సాహంగా అడుగులు వేస్తున్నారు. తమపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకు మెరుగైన సేవలందిస్తా మని వారు ప్రమాణం చేయనున్నారు.

## సింగరేణి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి ఎస్. తిరుపతి



ప్రజాపక్షం / రెబ్బెన : సింగరేణి ఆవి ర్భావ వేడుకలను కార్మికుల పండు గలా ఘనంగా నిర్వహించాలని, లేని పక్షంలో గోలేటి జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించే కార్యక్ర మాలను బహిష్కరిస్తామని ఆల్ ఇం డియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్. తిరుపతి హె చ్చరించారు. ఆదివారం గోలేటిలోని కేఎల్ మహేంద్ర భవన్ లో జరి గిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు అహ ర్నిశలు కష్టపడి సంస్థకు వందల కోట్ల లాభాలు ఆర్జించి పెడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల పేరుతో వేడుకలను మామూలుగా నిర్వహిం చాలని యాజమాన్యం సర్క్యులర్ జారీ చేయడం సరికాదన్నారు. గతంలో భీమన్న స్టేడియంలో సాంస్కృతిక కార్యక్రమాలు, వాతావర ణంలో జరిగే వేడుకలను ఇప్పుడు పరిమితంచే యడం కార్మిక కుటు ంబాలను నిరాశకు గురిచేస్తోందని పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ సింగరేణి నిధులను వినియోగిస్తూ, ఇప్పుడు ఆవిర్భావ దినోత్సవానికి నిధులు లేవన్నట్లు వ్యవహరించ డం సంస్థ ఆర్థిక స్థితిపై అనుమా నాలు కలిగిస్తోందని విమర్శించారు. యాజమాన్యం తన మొండి వైఖరి వీడి ఘనంగా ఏర్పాట్లు చేయాలని, లేకుంటే గుర్తింపు సంఘం హోదాలో వేడుకలను బహిష్కరిస్తామని స్పష్టం చేశారు.

## ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగింపు అప్రజాస్వామికం

డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ



ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం అప్ర జాస్వామికమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ విమర్శించారు. ఏఐసిసి, టిపిసిసి ఆదే శాల మేరకు ఆదివారం ఆసిఫాబాద్ పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం అంబే ద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాడ్సేను పూజించే వారు కాబట్టే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గాంధీ పేరును తొలగిస్తోందని మండిపడ్డారు. 2014లో అధి కారంలోకి వచ్చిన బిజెపి ఈ పథకానికి నిధుల కోత పెడుతూ నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని ఆరో పించారు. రాజ్యాంగాన్ని మార్చే కుట్రలకు తెరలేపి మనుస్మృతిని అమలు చేయాలని బిజెపి పన్నాగం పన్నుతోందని విమర్శించారు. సోనియా గాంధీ కుటుం బంపై కక్షపూరితంగా కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం కోసం గాంధీ, నెహ్రూ చేసిన త్యాగాలను ప్రజలు ఎన్నటికీ మరువరని, రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కుల మతాల పేరిట రాజకీయం చేసే వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం



ప్రజాపక్షం / మంచిర్యాల : నిత్యం ధ్యానం చేయడం వల్ల ఆరోగ్య కరమైన జీవితాన్ని పొందవచ్చని వైద్యులు డాక్టర్ కెవిఎన్. సుకుమార్, డాక్టర్ సమీరా రెడ్డి తెలిపారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సంద ర్భంగా ఆదివారం మంచిర్యాల హైటెక్ సిటీలోని మైత్రి యోగా నేచర్ క్యూర్ సెంటర్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజూ కనీసం 20 నుంచి 30 నిమి షాల పాటు ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలని సూచిం చారు. దీనివల్ల రక్తపోటు, మధుమేహం, మైగ్రేన్, హార్మోనల్ సమస్య లతో పాటు మానసిక ఒత్తిడి వంటి జీవనశైలి వ్యాధులను నివారించ వచ్చని వివరించారు. ధ్యానం వల్ల మనసుకి స్పష్టత, శాంతి లభిస్తా యని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లల వయసు నుంచే ధ్యా నాన్ని అభ్యసించడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని, కిశోర దశ, మ ధ్య వయస్సు, వృద్ధాప్యంలో కూడా ఇది ఎంతో అవసరమని తెలిపా రు. ఒత్తిడితో కూడిన ప్రస్తుత కాలంలో ధ్యానం ఒక దివ్యౌషధంలా పనిచేస్తుందని స్పష్టం చేశారు.ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ త్రినాథ్ రావు, పలువురు ప్రముఖులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## టెంట్ హౌస్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన సర్పంచ్‌లకు సన్మానం



ప్రజాపక్షం / జన్నారం : జన్నారం మండల కేంద్రంలో ఆదివారం టెంట్ హౌస్ యూని యన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన పంచా యతీ ఎన్నికల్లో గెలుపొందిన సభ్యులను ఘనంగా సన్మానించారు. యూనియన్ అధ్య క్షుడు పర్ల శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో విజేతలైన లక్ష్మీ రాజం, రవి నా యక్, ముంజంపల్లి సాయి, లక్ష్మణ్, తిరుపతి లను పూలమాలలు, శాలువాలతో గౌరవించా రు. వీరి విజ య ం తమ యూనియన్‌కే గర్వ కారణమని హ ర్షం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో టెంట్ హౌస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మెంగని సదన్న, కోశాధికారి నిమి షకవి రాజేందర్, ఉ పాధ్యక్షులు కందుల రాజేందర్, సీనియర్ నా యకులు పులిశెట్టి శ్రీనివాస్, కొత్త వేణుగోపాల్ గుప్తా, గాజుల మల్లేష్, అలీం పాల్గొన్నారు.

## హాస్టళ్లలో నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలి

యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి



ప్రజాపక్షం / లక్షెట్టిపేట : హాస్టల్ విద్యార్థులకు ప్రతి రోజూ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందేలా అధి కారులు పర్యవేక్షణ చేయాలని యునైటెడ్ స్టూడెంట్స్ ఫెడ రేషన్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. ఆదివారం మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట లోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహం, ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి విద్యా ర్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని హాస్టళ్లలో విద్యార్థుల కోసం వెంటనే వాటర్ హీటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. వసతిగృహాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకూడదని పేర్కొన్నారు. ఎస్సీ హాస్టల్ లో విద్యార్థుల కోసం డైనింగ్ హాల్, ప్లాట్ ఫారం, అదనపు గదులను నిర్మించాలని డిమాండ్ చేశారు. శుభ్రమైన తాగు నీరు, పరిశుభ్రమైన వంటగది ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్ పరిసరాలు ఆరోగ్యక రంగా ఉండేలా నిరంతర శుభ్రత నిర్వహించాలని, విద్యా ర్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఉన్న తాధికారులు తనిఖీలు చేపట్టాలని సూచించారు. విద్యా ర్థుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ విధానాలు అమలు కావాలని ఆయన ఆకాంక్షించారు.

## యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి



ప్రజాపక్షం / తిర్యాని : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కోసం క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అనిల్ అన్న యువ సైన్యం పిలుపునిచ్చింది. ఆదివారం మండలంలోని పంగిడి మాదర రైతు వేదికలో అనిల్ అన్న యువ సైన్యం ఆధ్వర్యంలో పలు గ్రామాలకు చెందిన క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సర్పంచ్ తుమ్రం గోపాల్, ఆత్రం రాధా తమ చేతుల మీదుగా పంగిడి మాదర, మంద గూడ, రాజుగూడ, పర్వేకిగూడ గ్రామాలకు చెందిన యువ తకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత లోని నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యంగా ఈ కిట్ల పంపిణీ చేపట్టామన్నారు. సమయాన్ని వృథా చేయకుండా క్రీడల్లో రాణించి గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. యువతను ప్రోత్సహించేందుకు అనిల్ అన్న యువ సైన్యం చేస్తున్న కృషి అభినందనీయ మని కొనియాడారు.

## వృద్ధురాలికి అమ్మ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



ప్రజాపక్షం / దండేపల్లి : దిక్కులేని వృద్ధురాలికి అ మ్మ ఫౌండేషన్ సభ్యులు అం డగా నిలిచి మానవ త్వాన్ని చాటుకున్నారు. దండేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డులో నివసి స్తున్న అవునూరి రాజవ్వ అ నే వృద్ధురాలికి ఆదివారం మూడు నెల లకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ రాజవ్వకు ఎవరూ లేకపోవడంతో తినడానికి కూడా తిండి లే క తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. దీంతో స్పందించి ఆమెకు అవసర మైన సరుకులను పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారు ఎవరైనా ఉంటే తమ ఫౌండేషన్ కు సమాచారం అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు. సామాజిక బాధ్యతగా పేదలను ఆదుకోవడానికి తమ సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కట్ట వెంకటేష్, అధ్యక్ష కార్యదర్శులు చెన్నవేని భాను ప్రసాద్, అల్లంల కుమార స్వామి యాదవ్, సభ్యులు గాండ్ల వెంకటేశు, రజిత పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప ఆరాట్టు ఉత్సవం

ప్రజాపక్షం / జన్నారం : జన్నారం మండల కేంద్రంలోని హరిహర పుత్ర అయ్యప్ప దేవా లయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆరాట్టు ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిం చారు. శబరిమల సంప్రదాయాన్ని అనుస రిస్తూ అయ్యప్ప, గణపతి, సుబ్రహ్మణ్య ఉత్సవ విగ్రహాలను బాదంపెల్లి గోదావరి నదీ తీరానికి తరలించారు. అక్కడ వేద పండితులు రాజన రేంద్ర శర్మ, సంజయ్ త్రిపాఠి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, విగ్రహాలకు గోదావరి నదిలో పవిత్ర చక్ర స్నానాలు చేయించారు.

## నేడే సర్పంచ్ అభ్యర్థుల ప్రమాణ స్వీకారం

ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ : మండలంలో రెండో విడత సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల ద్వారా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖాధికారులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులతో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఈ కార్య క్రమానికి తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పంచాయతీ శాఖ అధికారులు కోరారు. నూతన పాలక వర్గాల కొలువుదీరనుండటంతో గ్రామాల్లో సందడి నెలకొంది.

# ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరు తొలగింపుపై కాంగ్రెస్ ఆగ్రహం

**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం మార్చడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు నిరసన చేపట్టారు. ఆదివారం పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని పేదల ఆకలి తీర్చే అత్యంత కీలకమైన పథకం నుండి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించి, వికసిత్ భారత్ గ్రామీణ ఉపాధి పథకంగా మార్చడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. పేదల సంక్షేమం కోసం ఉద్దేశించిన పథకానికి గాంధీజీ పేరు ఉండటం దేశానికే గర్వకారణమని, కేవలం రాజకీయ కక్షతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని పథకానికి పాత పేరునే కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిర్, షబ్బీర్ హుస్సేన్, యూసుఫ్ ఖాన్, మహేష్, రమేష్, మహారాజ్, ముజంమిల్, సాబీర్, శ్రీకాంత్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం మార్చడాన్ని నిరసిస్తూ ఆదివారం పెంచికల్ పేట్‌లో కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు సముద్రాల రాజన్న నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం సముద్రాల రాజన్న మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చే అత్యంత కీలకమైన పథకం నుండి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం దుర్మార్గమని విమర్శించారు. రాజకీయ కక్షతో పేరు మార్చడం ద్వారా కేంద్రం పేద ప్రజలను, గాంధీజీని అవమానిస్తోందని మండిపడ్డారు. దేశానికే గర్వకారణమైన గాంధీ పేరును పథకానికి వెంటనే పునరుద్ధరించాలని, పాత పేరునే కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ ఉస్మాన్, మాజీ సర్పంచ్ చంద్రమౌళి, భుజంగరావు, నాయకులు రాచకొండ కృష్ణ, పాగిడే ఆశన్న, బాపూజీ, చంద్రకాంత్, సంతోష్, చందు, నందు పాల్గొన్నారు.

# హనుమండ్ల మల్లయ్య స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**ప్రజాపక్షం / తిర్యాని :** తిర్యాని మండల సాధకులు, మాజీ జెడ్పిటిసి కీర్తిశేషులు హనుమండ్ల మల్లయ్య వర్ధంతిని పురస్కరించుకొని ఆయన స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఘనంగా ప్రారంభించారు. చింతపల్లి క్రికెట్ మైదానంలో ఏర్పాటు చేసిన మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, టెంకాయ కొట్టి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మల్లయ్య సర్పంచ్‌గా, జెడ్పిటిసిగా మండలానికి ఎనలేని సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడి రాణించాలని ఆకాంక్షించారు. బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ముత్యం రాజయ్య, మడావి గుణవంత్ రావు, గాయంగి మల్లేష్, కిలిశెట్టి శంకర్, టెంట్ శ్రీనివాస్, వాసాల సత్యనారాయణ, ఆయన అభిమానులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలి..



**ప్రజాపక్షం/లక్ష్మణచందా :** మండలంలోని కనకాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ సింగం రాజలక్ష్మి వెంకటరాజు ఆదివారం మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా చేసుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడపాలని గ్రామ ప్రజలందరికీ మన్ననలు పొందే విధంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ ను ఉద్దేశించి మాట్లాడారు.అనంతరం నూతన సర్పంచ్ ను బొకే తో సన్మానించారు.వీరి తోపాటు డిసిసిబి,వైస్ చైర్మన్ రఘునందర్ రెడ్డి,ఎఫ్ఎసిఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్,సింగం సాయన్న,పూసపర్తి సత్యనారాయణ మేరస్ జిల్లా సంఘం అధ్యక్షుడు నైనం ప్రమోద్ తిప్పని రమేష్ పాల్గొన్నారు.

# నిర్మల్ నుండి శబరిమల వెళ్లిన ఆర్టీసీ బస్సు..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ నుండి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి నిర్మల్ డిపో నుండి ప్రత్యేక బస్సు బయలుదేరిందని డిపోమేనేజర్ కే.పండరి తెలిపారు.ఈ బస్సు నిర్మల్ నుండి కాణిపాకం,అరుణాచలం,శ్రీరంగం,పళని,నుండి శబరిమలకు వెళ్తుందని,తిరుగు ప్రయాణంలో రామేశ్వరం నుండి నిర్మల్ వస్తుందని ఆయన తెలిపారు.ఈ యాత్రలో వెళ్తున్న భక్తులకు శుభాభివందనాలు తెలిపారు.అదే విధంగా ఈ నెల 24వ తేదీ రోజు పండరిపూర్,తెలజాభవాని ప్రత్యేక బస్సు నడుపుచున్నట్లుఆయన తెలిపారు.ఛార్జి 2250/ ఉంటుందని ప్రయాణికులు ఆన్ లైన్ లో గాని నిర్మల్ బస్టాండ్ లో గాని టికెట్ బుక్ చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు 995922 6003, 7382842558లో సంప్రదించాలని ఆయన కోరారు.

# సింగరేణి పెటిక ఉద్యోగుల ఐక్యతతోనే హక్కుల సాధన

**ప్రజాపక్షం / నస్పూర్ :** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పెటిక ఉద్యోగులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని సింగరేణి పెటిక ఎంప్లాయిస్ ఇంచార్జి కన్వీనర్ పేరం రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం నస్పూర్ కాలనీలో శ్రీరాంపూర్ ఏరియా స్థాయి పెటిక ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. అనంతరం రాష్ట్ర కమిటీకి అనుబంధంగా పనిచేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. శ్రీరాంపూర్ ఏరియా స్థాయి కమిటీని ఏర్పాటు చేసి, ఆ వివరాలను రాష్ట్ర కమిటీకి అందజేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల ప్రమోషన్లు, బదిలీలు, సర్వీస్ అంశాలలో పారదర్శకత ఉండాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య సదుపాయాలు, మెడికల్ రీఇంబర్స్‌మెంట్, ఇన్సూరెన్స్ వంటి సామాజిక భద్రత




అంశాలపై యాజమాన్యం దృష్టి సారించాలన్నారు. యువ ఉద్యోగులకు మార్గదర్శనం చేస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. ఏరియా స్థాయిలో సమస్యలను గుర్తించి రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సుమారు 250 మంది పెటిక ఉద్యోగులు పాల్గొని తమ మద్దతు ప్రకటించారు.

# రాజీ మార్గమే రాజమార్గం

## న్యాయమూర్తి అజయ్ ఉల్లం



**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** లోక్ అదాలత్ ద్వారా వేగవంతమైన న్యాయం, ఖర్చు తగ్గింపు, పరస్పర సౌహార్దంతో సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని న్యాయమూర్తి అజయ్ ఉల్లం తెలిపారు. ఆదివారం సిర్పూర్ టి మండల కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అదాలత్‌లో సివిల్, క్రిమినల్, సమరీ ట్రయల్, కుటుంబ వివాదాలు, బ్యాంకు కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించారు. మొత్తం 884 కేసులు గుర్తించగా, అందులో 804 కేసులు రిఫర్ చేయబడ్డాయి. వీటిలో 658 కేసులు రాజీ ద్వారా పరిష్కారమయ్యాయి. ఈ పరిష్కారాల ద్వారా మొత్తం 5,14,800 రూపాయల మేర పరిహారం అందినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. శ్రీనివాస్, సీనియర్ అడ్వకేట్ కిషోర్ కుమార్, అడ్వకేట్ గణత కల్యాణ్, ఏపీపీ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మండల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 200607 విద్య సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు 18 సంవత్సరాల తర్వాత పట్టణంలోని స్థానిక జీవిఆర్ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు .అప్పుడు చదువుకున్న స్నేహితులందరూ వివిధ స్థలాల నుండి వచ్చి ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు తమ పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలు, వారు చేసిన అలరించి గురు చేసుకునానరు.అప్పుడు తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు అయిన ప్రధానోపాధ్యాయురాలు రమమేదం,ఉపాధ్యాయులు ఆయన సునీత, మాధవి,శ్రీలత,లావణ్య,విజయలక్ష్మి,సరళ టీచర్లను ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించి పాల్గొంలతో సత్కరించి తమ కృతజ్ఞత భావాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగీత,



సంధ్యారాణి,దివ్య, అనూష,రోజా, రాణి,రేవతి, పద్మ,నందిని, శ్రావణి,తిరుమల,మౌనిక, సరిత,లత, సౌజన్య,మహేశ్వరి,సుజాత ,శ్రీలత,మమత ,జ్యోతి,సౌజన్య,ప్రసన్న,వసంత,శాలిని,శిరీష,రాజలక్ష్మి ,దివ్యభారతి ,జ్యోతి,రాజా కళ,దుర్గ,రజిత,తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ గూడెం 'చాకిరేవు'లో డా.అప్పాల కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమం

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని దట్టమైన అటవీప్రాంతంలో,విద్యుత్ కాంతులు,రోడ్డు సౌకర్యం లేని చాకిరేవు లో డా.అప్పాల కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవాకార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు.అక్కడికి చేరుకోవడానికి,సామాగ్రిని మోడలను,సిబ్బందిని తరలించడానికి కొసగుట్ట నుండి ట్రాక్టర్లు,ద్విచక్ర వాహనాలను ఉపయోగించారు,చాకిరేవు, వసుపల్లి,నాయక్ పోడ్ గూడ,కొత్తగూడెం గ్రామాల ప్రజలకు వైద్య శిబిరం నిర్వహించి సుమారు 55 మంది చిన్నపిల్లలను,70 మంది పెద్దవారిని పరీక్షించి ఉచితంగా సుమారు రెండు లక్షల విలువైన మందులు పంపిణీ చేశారు.నోచుకోకుండా జీవిస్తున్న వీరికి గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం లేకపోవడం వల్ల చీకటి పడగానే బయటక వెళ్ల లేని పరిస్థితిని గమనించి ప్రతి ఇంటికి సోలార్ లైటింగ్ లను,ఆదివాసి గోండు గిరిజన ప్రజలు ఇత్తడి సర్వలు ఆరాధ్యం గా భావిస్తారని నాల్గు గూడెం ల ప్రజలకు ఇత్తడి వంటి సామాగ్రిని అందజేశారు.అలాగే అటవీ ప్రాంతంలో తీవ్రమైన చలిని దృష్టిలో పెట్టుకుని దుప్పట్లు ,స్వెట్టర్లు,అందజేశారు. పంచాయతీ సెక్రటరీతో నరేందర్,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఆశిష్,డా.శ్రీనివాస్ ,మైన ఆరవింద్,పోలీస్ భీమేష్,దీపక్ రెడ్డి,రాజేష్ రెడ్డి వార్డ్ మెంబర్ జంగుబాయి,హేమంత్ గ్రీష్మ,గ్రామ పటేల్ పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానం..

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని కాంగ్రెస్ అభ్యర్థులకు మాజీ ఎమ్మెల్యేలు విఠల్ రెడ్డి,నారాయణరావు పటేల్ నూతనంగా గెలుపొందిన సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరిన నగర్ సర్పంచ్ బాబన్న,వట్టోలి సర్పంచ్ నడిపి సాయన్న,బాగాపూర్ ఉపసర్పంచులకు ఘనంగా సత్కారం చేసి అభినందనలు తెలిపారు.అలాగే అభినందనలు తెలుపుతూ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు కాంగ్రెస్ పార్టీ తరుపున ఎల్లవేళలా ఉంటాయని తమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలన అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి,నాయకులు సాయా రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు,వెంకట్రావు మండల యూత్ అధ్యక్షుడు ప్రసాద్ షఫీ ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే మున్సిపాలిటీ అభివృద్ధి

మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** గత ప్రభుత్వం పాలనలో అభివృద్ధికి నోచుకోలేక అనేక ఇబ్బందుల్లో ఉన్న ఖానాపూర్ మున్సిపాలిటీని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల నుండి అభివృద్ధి ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అని కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఖానాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజురా సత్యం మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడే ఎమ్మెల్యే పై బిజెపి నాయకులు అవగాహన లేని ఆరోపణలు చేయడం ఏంటని,పట్టణ అభివృద్ధికి 5 కోట్ల రూపాయలతో చేస్తున్న అభివృద్ధి పనులు బిజెపి,బీఆర్ఎస్ పార్టీ నాయకుల కంటికి కనబడడం లేదని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఖానాపూర్ మున్సిపాలిటీని పనులను నిర్లక్ష్యం చేసినప్పుడు స్పందించని బిజెపి పార్టీ నాయకులు,నేడు రహస్య ఒప్పందంలో భాగంగా మున్సిపాలిటీ వద్ద ధర్నా చేయడం విడ్డూరం.పట్టణ ప్రజల ఇబ్బందుల మేరకు కోతులను పట్టించి,తాగునీటి సమస్య పరిష్కరించి,నూతన రోడ్లు, మురికి కాలువలను నిర్మించి,మున్సిపాలిటీ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య రోడ్ వెడల్పు పనులను పునఃప్రారంభించినది అభివృద్ధిలో భాగం కాదా అని,అలాగే గత ఎడు సంవత్సరలా నుండి బిజెపి ఎంపీ ఉన్నారు.వారు ఖానాపూర్ మున్సిపాలిటీకి ఎన్ని నిధులు ఇచ్చారు.అసలు బిజెపి పార్టీ ఎంపీ ఎమ్మెల్సీకు ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీ అనేది ఒకటి ఉంది అని తెలుసా,తెలిస్తే మున్సిపాలిటీకి ఎన్ని నిధులు ఇచ్చారు అని బిజెపి నాయకులు పట్టణ ప్రజలకు తెలపాలి,లేకపోతే ఇలాంటి చౌకబారు రాజకీయాలు మానేసి ఖానాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని అనాన్రు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట



సత్యం,మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్,కౌన్సిలర్ కురమ శ్రీనివాస్,నాయకులు అమానుల్లా ఖాన్,జన్నారపు శంకర్,పర్మి సురేష్,ద్యాపతి రాజేశ్వర్,శేషాద్రి,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ నాగవ్వపై అసత్యపు ఆరోపణలు తగవు



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ఖానాపూర్ మండలంలోని గోడల పంపు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిచిన పంబాల నాగవ్వను మండల మాల మహానాడు ఆధ్వర్యంలో ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాల మాహానాడు నాయకులు మాట్లాడుతూ రాజకీయ దురుద్దేశ్యంతోనే రాజ్యాంగ బద్ధంగా గెలిచిన నాగవ్వను అసత్యపు ఆరోపణలు చేయటం తగదని సూచించారు.గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి సహకరించలని కోరారు.దళితుల ఐక్యతను దెబ్బతీసే కుట్రలు చేయడాన్ని నాయకులు కండించారు.ఈ కార్యక్రమంలఅఓ మాల సంఘ నాయకులు ద్యాపతి రాజేశ్వర్,మగ్గిడి సురేష్,చుక్కల రాజేశ్వర్,గుడిమందుల శ్రీహరి,ద్యావతి దామోదర్,మేకల సంజయ్,మేస సతీష్ ఉన్నారు.

# గిరి దిగంబర్ రావు మరణం విద్య వ్యవస్థకు తీరని లోటు

**ప్రజాపక్షం/బోధన్:** గిరి దిగంబర్ రావు మరణం బోధన్ విద్యా వ్యవస్థకు తీరని లోటు అని విద్యా వ్యవస్థ అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో మాతృశ్రీ విద్యా సంస్థల అధినేత గిరి దిగంబర రావు మృతికి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రైవేట్ పాఠశాల, కళాశాలల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ముగిసిన హనుమాన్ ఆలయ జాతర,అక్కట్టుకున్న కుస్తీ పోటీలు

**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని బోర్గవ్,గ్రామంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న హనుమాన్ ఆలయ జాతర ఉత్సవాలు ఆదివారంతో మూగసింది.శనివారం రాత్రి కనుల పండుగ,బోనాలు శోభయాత్ర గ్రామ ప్రధాన విధుల గుండా అంగరంగ వైభవంగా కొనసాగింది.ఆదివారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కుస్తిపోటిలు నిర్వహించారు.ఈ కుస్తిపోటిల్లో తెలంగాణ,మహారాష్ట్ర,కర్ణాటక,మల్లయోదులు పాల్గొన్నారు.పెద్ద ఎత్తున అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కుస్తిపోటిల్లో గెలుపోందిన ప్రథమ బహుమతి 7501రూ,ద్వితీయ బౌహుమతి 5501రూ,తృతీయ బహుమతి 2501 రూ,ఆలయ కమిటీ, గ్రామ కమిటీ వారు అందజేశారు.ఈ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండడానికి తానూర్ ఎస్సై నవనీత్ రెడ్డి,ఆధ్వర్యంలో పోలీస్ గట్టి



బందోబస్తును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శివాజీ పటేల్,మాజీ ఆత్మ డైరెక్టర్లు పోతా రెడ్డి,పల్లె విట్టల్,సుదర్శన్,ఆలయ కమిటి,గ్రామ కమిటీ,గ్రామస్తులు,యువకులు,వివిధ పార్టీ ల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ 150వ జయంతి క్రికెట్ టోర్నమెంట్ వేడుకలు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ 150వ జయంతిని పూరస్కరించుకొని నిర్మల్ జిల్లా కేంద్రంలో శూర జిమ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.శాతకర్ణి యో ధస్, శివాజీ సురస్,వృథ్వీరాజ్ వీరాస్,మహారాణ ప్రతాప్‌ధీరస్ నాలుగు టీం లు టోర్నమెంట్లో పాల్గొన్నాయి.హోరహోరిగా సాగిన మ్యాచులు ఫైనల్లో శాతకర్ణి యోదాస్ 89 పరుగులు చేయగా లక్ష్యాన్ని మహారాణ ప్రతాప్ టీం మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేదించింది.ఫైనల్ లో గెలుపొంది మహారాణ ప్రతాప్ జట్టు ట్రోఫీని చేజిక్కించుకుంది.గెలుపొందిన డాక్టర్లు,క్రీడాకారులు అభినందించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామంలో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 198588 విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. పలువురు విద్యార్థులు వివిధ వ్యాపారాలలో ఉన్నారు. వారు తమ పాత సంఘటనలు నెమరు వేసుకున్నారు. అందరు కలిసి ఉండాలని ప్రతి ఒక్కరికి సహాయ పడాలని కోరుకున్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లా సోన్ మండల్ పరిధిలోని కడ్తల్,గంజల్,సాకెర సోన్ గ్రామాలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఆదివారం స్థానిక సాకెర గ్రామ శివారులో గల శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా సన్మానించడం జరిగింది.ఆయా గ్రామాలలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ లు కడ్తల్ గ్రామ సర్పంచ్ గుర్రం రాము,సోన్ గ్రామ సర్పంచ్ వనజ కృష్ణ ప్రసాద్ రెడ్డి,గంజల్ గ్రామ సర్పంచ్ వెంకట రమణ,కడ్తల్ ఉపసర్పంచ్ సాయికుమార్,సాకెర ఉపసర్పంచ్ మహేందర్,గ్రామ వార్డు మెంబర్ లకు కడ్తల్ మాజీ సర్పంచ్ పోశెట్టి,సోఫీనగర్ యూత్ లీడర్ బొడ్డు నాగేష్,సయ్యద్ ముజాహిద్దీన్ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమా



నికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి,ట్రెస్మా నిర్మల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# నందిపేట్‌లో మరో సహకార సంఘం

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలో మరో సహకార సంఘం ఏర్పాటు కానుంది. ప్రభుత్వం కొత్తగా 8 సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని ఆలోచనలో ఉంది. నందిపేట్‌లో కొత్త సంఘం ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిదులు సంబంధిత మంత్రిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఇన్నేళ్లకు కల నెరవేరనుంది. అయిలాపూర్ సహకార సంఘ పరిధిలో నందిపేట్, వెల్మల్, ఆంధ్రనగర్, కంటం గ్రామాలు ఉన్నాయి. ఇందులో నందిపేట్‌ను కొత్తగా ఏర్పాటుకు పావులు కదుపుతున్నాయి.

# మెగా హెల్త్ క్యాంపుకు అనూహ్య స్పందన

**ప్రజాపక్షం/మోర్తాడ్:** రోటరి క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో మోర్తాడ్ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మెగా హెల్త్ ఉచిత క్యాంపుకు అనూహ్య స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో మహిళలకు క్యాన్సర్ ముందస్తు గుర్తింపు కోసం కోల్పోస్కోపీ, మామోగ్రఫీ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని మా ఈఎన్‌టి హాస్పిటల్, వైద్య బృందం సహకారంతో చెవి, ముక్కు, గొంతు (ఈఎన్‌టి) వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ శ్రీను నాయక్ వైద్య బృందం ఆధ్వర్యంలో ప్రాథమిక దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. ఈ పరీక్షలకు పెద్ద సంఖ్యలో 400మంది మహిళలు, గ్రామస్తులు హాజరై ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రాజెక్టు ఛైర్మన్‌లుగా డాక్టర్ ఎం.భూమారెడ్డి, ఆర్‌టిఎన్ డాక్టర్ ఆరుణ, డాక్టర్ శ్రీను నాయక్ తదితరుల సేవలు విశేషంగా నిలిచాయని నిర్వహకులు తెలిపారు. ఈ మేరకు రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ అధ్యక్షులు పి.నర్సింహారావు, సెక్రెటరి గంజి రమేష్ లు మాట్లాడుతూ.. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవ కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లర్నింగ్ ఫెసిలిటేటర్ సింగ్ ఠాకూర్, సభ్యులు సూర్య ప్రకాష్, శంకర్, శ్రీనివాస్, గిరీష్ కుమార్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చర్చిలలో దుస్తుల పంపిణీ..

క్రిస్మస్ ముందస్తు వేడుకలు..




**ప్రజాపక్షం/ఖానాపూర్ :** రానున్న క్రిస్మస్ పండగను పురస్కరించుకొని ఖానాపూర్ మండల చర్చిలలో అదివారం బట్టల పంపిణీ కార్యక్రమం చేసిన ఖానాపూర్ పట్టణంలో గల చిత్ర మిషన్ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ ఫౌండర్ చైర్మన్ నేత్ర వైద్య సహాయకులు చిత్రలత రెడ్డి మల్ల.స్థానికంగా ఉన్న చర్చిలలో చీరలు,బట్టలు అందజేశారు.ఈ సందర్భంగా ఖానాపూర్,కడెం పాస్టర్ ప్రశాంత్,రాజబాబులు మాట్లాడుతూ,ప్రతి ఒక్కరు మానవతా దృక్పధం కలిగి ఉండాలని,అప్పుడే భూమి మీద బీదరికాన్ని బయించగలమని,పరలోకం విడిచి మానవ మాత్రుడిగా ఈ భూమి మీద జన్మించిన యేసు క్రీస్తు వలె ప్రేమ తత్వాన్ని కలిగి ఉండాలని పత్రి ఒకరికి కిస్మస్ శుభములు కలగాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలోని సుర్జాపూర్ గ్రామం జీసస్ మిరాకిల్ చర్చ్ పాస్టర్ ఏసుదాస్,సత్తెనపల్లి,గ్రామ ఎఫ్ఐజిసి చర్చ్ పాస్టర్ అహరోన్,గాంధీనగర్ చర్చ్ పాస్టర్ రవి,పలువురు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా సర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవం

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామ సర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం సాదాసీదాగా చేయనున్నట్టు గ్రామ సర్పంచ్ మీసాల లక్ష్మి నారాయణ అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎలాంటి ఆర్భాటం లేకుండా చేయనున్నట్టు, అవే నిధులు అభివృద్ధి పనులకు కేటాయించనున్నట్టు చెప్పారు.

# అంబం గేటు వద్ద రోడ్డు ప్రమాదం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల పరిధిలోని అంబం గేటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. బాధితుడు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. అంబం గ్రామానికి చెందిన యేర్రోళ్ల గంగారాం ఈ నెల 19న తన టివిఎస్ ఎక్సెల్ పై వరి పొలానికి ఎరువులు కొనేందుకు ఎడపల్లికి వచ్చారు. అయితే ఎరువుల దుకాణం మూసి ఉండటంతో తిరిగి గ్రామానికి బయలు దేరారు. ఈ క్రమంలో అంబం గేటు వద్ద తన గ్రామం వైపు మళ్లుతుండగా, బోధన్ వైపు నుంచి అతివేగంగా వచ్చిన మోటార్ సైకిల్ ఏపీ 13ఎల్ 2650 వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ప్రమాదాన్ని గమనించిన బాధితుని సోదరుడి కుమారుడు యొర్రోళ్ల దత్తు వెంటనే స్పందించి క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బైక్ నడిపిన వ్యక్తి నిర్లక్ష్యం, అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని ఆయన పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## సర్పంచ్‌ను అభినందించిన పెన్షనర్ల సంఘం సభ్యులు



ప్రజాపక్షం/రాయపర్తి: ఇటీవల రాయపర్తి సర్పంచ్‌గా ఎన్నికైన గారె సహేంద్ర బిక్షపతిని మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీలోని వారి నివాసంలో ఆదివారం సీనియర్ సిటిజన్స్ కమిటీ, మండల పెన్షన్ సంఘం అధ్యక్షుడు ఎండి ఉస్మాన ఖాన్, కార్యదర్శి రావుల భాస్కరరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ మాట్లాడుతూ గ్రామంలో పేరుకుపోయినటువంటి అనేక రకాలైన సమస్యలను సత్వరమే ప్రజాస్వామ్యబద్ధంగా ధర్మబద్ధంగా పరిష్కరించాలని కోరారు. విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అనేక రకాలైన సామాజిక సమస్యలను పరిష్కరించే దిశలో సీనియర్ సిజిజన్ల కమిటీ, మండల పెన్షన్ సంఘం పూర్తి స్థాయిలో సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఆకుల నరేందర్ రావు, గౌరవ సలహాదారు ఉప్పు రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:వరంగల్ జిల్లా కాశిబుగ్గలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పెండెల సంపత్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించిన బిసి సర్పంచ్‌లకు, టిఆర్‌పి సర్పంచ్‌లకు వరంగల్ జిల్లా కమిటీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. బిసి రాజ్యాధికారమే టిఆర్‌పి లక్ష్యమని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మపురి రామారావు, జిల్లా నాయకులు కొలిపాక సాంబశివుడు, చిర్ర రాజేష్ కన్న, అడ్డికిచర్ల చాణిక్య, బూర సురేష్, గరిగె జస్వంత్, గరిగె సుమతి, గరిగె రచన, రాచర్ల కళ్యాణి, అదుప రమాదేవి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/నల్లబెల్లి(నర్సంపేట):ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రొట్టె సురేష్ కుటుంబానికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాకారం అందించి ఆదుకున్నారు . ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని అర్వనపల్లి గ్రామానికి చెందిన రొట్టే సురేష్ రిపోర్టర్‌గా కొనసాగుతు గత పది రోజుల క్రితం నర్సంపేట మండలంలోని ఇటుకాల పల్లి గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారు . మృతునికి ఇద్దరు కుమారులు ఉండటంతో పూర్వ విద్యార్థులైన 2005 లో పదో తరగతి చదువుకున్నా విద్యార్థులు ఎండి చాంద్‌పాషా ,పులిగుజ్జుల రఘు , ఒక్కుల నగేష్ ఆధ్వర్యంలో 20 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించి కుటుంబానికి భరోసా కల్పించారు . ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బత్తుల రాజేష్ ,పప్పు విజయకుమార్ ,బాడిసే కుమార స్వామి ,బొల్ల అనిల్ ,పులుకుర్తి రఘు ,ఎల్లబోయిన సుమన్ తదితరులు పాల్గొన్నారు .

# కోట్ల రహదారులు.. కేజీ వీల్స్‌కు బలులు!

### పాలకుల అభివృద్ధి.. పాలనా నిర్లక్ష్యం మధ్య నలిగిపోతున్న గ్రామీణ రోడ్లు




ప్రజాపక్షం/నెక్కొండ: కోట్ల రూపాయలు వెచ్చించి శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు గ్రామాలకు బిటి, సిసి రోడ్లు వేసి ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు కల్పిస్తున్నామని గొప్పలు చెబుతున్న పాలకుల మాటలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలకు పొంతన లేకుండా పోతోంది. గ్రామాల్లో తాజాగా వేసిన బిటి రోడ్లు కళ్ల ముందే నాశనం అవుతున్నాయి. కారణం చట్ట విరుద్ధంగా రోడ్లపై తిరుగుతున్న కేజీ వీల్స్ ట్రాక్టర్లు, భారీ మోటార్లు, ఉదయం ఆరు గంటలకే కేజీ వీల్స్ టాక్టర్ రోడ్లపైకి రావడంతో, కొత్తదనాన్ని మించిన రహదారులు కొద్ది రోజుల్లోనే చీలికలు, గోతులతో దయనీయ స్థితికి చేరుకుంటున్నాయి. భారీ వాహనాలు గ్రామీణ బిటి రోడ్లపై నడపరాదని గత ప్రభుత్వాలు స్పష్టమైన జీవోలు జారీ చేశాయి. అయినా ఆ జీవోలు కాగితాలకే పరిమితమై, గ్రామాల్లో అమలుకాని చట్టాలుగా మారాయి. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, జిపిఓలు ఈ నిబంధనలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. వారికి ఈ జీవోల గురించి తెలుసా? తెలియదా? లేక తెలిసిన పట్టించుకోవడం లేదా? అన్న సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు ప్రజల పన్నుల డబ్బుతో వేసిన రోడ్లు, మరోవైపు అదే రోడ్లను నాశనం చేస్తున్న కెజి వీల్స్ వాహనాలు మధ్యలో నలిగిపోతున్నది మాత్రం సామాన్య ప్రజలేనని, రోడ్లు చెడితే ప్రమాదాలు, వాహనాల నష్టం, ప్రయాణ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. పాలకులు రోడ్లు వేసినంత మాత్రాన అభివృద్ధి పూర్తయినట్లు కాదని, వాటిని కాపాడే బాధ్యత కూడా ప్రభుత్వానిదేనన్న విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది.

## నీటిని విడుదల చేయడానికి చేతకాని స్థానిక ఎమ్మెల్యే



ప్రజాపక్షం/ఖానాపూర్:పాకాల తైబందీపై ఎమ్మెల్యే మొండి వైఖరి వహిస్తున్నాడని మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, నర్సంపేట మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు, నర్సంపేట ఎఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పెద్ది సుదర్శన్‌రెడ్డి ముందస్తు ప్రణాళికతో పాకాల చెరువుకు గోదావరి నీటిని ఖానాపూర్ మండల రైతాంగానికి రెండు పంటలకు అందించి రైతుల పక్షపాతి అయ్యాడు. విజన్ కలిగిన నేత బిఆర్ఎస్ అధినేత బాపు కెసిఆర్‌ని ఒప్పించి, మెప్పించి నీటిని అందించి రైతులకు భరోసాను, రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపాడన్నారు. కానీ నేడు పాకాల చెరువు నిండుకుండలా నీటితో కలకలలాడుతూ ఉంటే రైతులకు నీటిని అందించే సాహసం, ధైర్యం లేక సీజన్ అయిపోయే సమయానికి కూడా తైబంది పై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా రైతులను గందరగోళానికి ఎంఎల్‌ఏ గురిచేస్తున్నారు. రైతులకు బాకీ పడ్డ రెండు పంటలకు బోనస్, రైతు భరోసా అందించకుండా కాలయాపన చేస్తూ ప్రభుత్వం మభ్య పెడుతుందన్నారు. నిన్నటి వరకు ఎడమొహం పెడ మొహం పెట్టుకున్న ముఖ్యమంత్రి, స్థానిక ఎంఎల్‌ఏ నేడు మాటలు కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై కాకుండా ఒకరికి రియల్ ఎస్టేట్‌పై ప్రేమ, ఒకరికి స్వంత కాంట్రాక్టులపై ప్రేమతో, రైతులతో సాగునీటిపై ఒక విజన్ లేకుండా సూట్ కేసులు బస్తా సంచులు నింపుకుంటున్నారన్నారు. రైతులు సకాలంలో యూరియా అందక రెండు తుఫాన్‌ల వలన గతంలో ఎన్నడూ లేని విధంగా దిగుబడి తగ్గి, పెట్టుబడి కూడా చేతికి రానటువంటి పరిస్థితులలో దుఃఖిస్తున్న రైతులు 20వేల ఎకరాలలో పంట నష్టం జరిగితే 2వేల ఎకరాలు మాత్రమే రైతుల పంట నష్టపోయారని నివేదిక అందించిన అధికారులు, పంట నష్టంపై స్థానిక లీడర్లు సర్వే చేయించి స్వంత పార్టీ రైతుల పేర్లతో నివేదిక పంపినను నష్టపరిహారం ప్రభుత్వం అందించలేదన్నారు. ఈ పాపం ఊరికే పోదని రానున్న ఎన్నికలలో చూపించే ఫలితాలు సాక్షాలవుతాయన్నారు. గ్రామాల్లో మిమ్మల్ని తరిమికొట్టే రోజులు వస్తాయన్నారు. ఇప్పటికైనా రైతుల పక్షాన నిలబడి రైతుభరోసా, బోనస్‌లను అందించి పాకాల తైబందీ ఖరారు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయాన్ని రైతులు, పార్టీ శ్రేణులు కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ దాసరి రమేష్, వార్డు సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ దెబ్బకు చతికిల పడ్డ కాంగ్రెస్



ప్రజాపక్షం/రాయపర్తి: స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ దెబ్బకు కాంగ్రెస్ పార్టీ చతికిల పడిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో స్థానిక ఎన్నికలలో గెలిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్, వార్డు సభ్యులను అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్నతల్లి లాంటి బిఆర్ఎస్ పార్టీ ఉంటూ పార్టీకి నమ్మక ద్రోహం చేస్తున్న ద్రోహులను వదిలిపెట్టేది లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అధికార మదంతో అధికారులతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్నో ప్రలోభాలకు గురి చేసిన తట్టుకొని నిలబడి విజయం సాధించిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్‌ల పోరాట పటిమ అద్భుతమని కొనియాడారు. గత ఎంఎల్ఏ ఎన్నికలలో పాలకుర్తి నియోజకవర్గంలో మండలంలో 60 శాతం ఓట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీ, సర్పంచ్ ఎన్నికలలో 30 శాతానికి పడిపోవడానికి దేనికి నిదర్శనమన్నారు. ఎంఎల్ఏ ఎన్నికలలో 31 శాతం ఉన్న బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఎన్నికలలో 65 శాతం ఓట్లు సాధించి పూర్వ వైభవం ప్రదర్శించి కాంగ్రెస్ పార్టీ నాయకత్వ అహంకారానికి అడ్డుకట్ట వేస్తూ దూసుకెళ్తుందని అన్నారు.ప్రజల పక్షాన ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మంచి ఆదరణ పొంది రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలలో ముందంజలో ఉండడం ఖాయమన్నారు. అధికారాన్ని, పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఎన్నికలకు తెలంగాణ ప్రజలు ఓటుతోనే గట్టి గుణపాఠం చెప్పారన్నారు. డబ్బు సంచులతో ప్రలోభపెట్టాలని చూసినా, బెదిరింపులకు పాల్పడినా ప్రజలు మాత్రం గులాబీ జెండా వైపే నిలిచారని, నామినేషన్ల దశ నుండే మన అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. ఏకగ్రీవాల పేరుతో బెదిరించారని, అయినా సరే మన కార్యకర్తలు, నాయకులు గులాబీ జెండాను వదలలేదని అన్నారు. ఈ గెలుపు బిఆర్ఎస్ కార్యకర్తల మనోధైర్యానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మండలాధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, బందేల బాలరాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ నుండి రాష్ట్ర స్థాయి నేతగా ఎదిగిన వెంకట్ గౌడ్

ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం జన్మస్థలంగా, గౌడ సామాజిక వర్గానికి చెందిన మడత వెంకట్ గౌడ్ తన కృషి, నిబద్ధతతో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందుతున్న నాయకుడిగా ఎదుగుతున్నారు. ఆర్థికంగా స్థిరపడిన కుటుంబ నేపథ్యం ఉన్నప్పటికీ, సామాజిక బాధ్యతను మరవకుండా ప్రజా జీవితంలో ముందుకు సాగడం ఆయన ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. కోట్ల రూపాయల ఆస్తి సంపాదించిన వెంకట్ గౌడ్ కుటుంబం నెక్కొండ మండల ప్రజలకు సుపరిచితమే. ముఖ్యంగా ఆయన తల్లి మడత సత్తెమ్మ మండల వ్యాప్తంగా ప్రజలతో మమేకమై, అప్యాయతతో కూడిన సేవాభావం కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. అలాంటి కుటుంబ సంస్కారం నుండి వచ్చిన వెంకట్ గౌడ్ రాజకీయాల్లోకి అడుగు బెట్టి తనదైన ముద్ర చేశారు. ఖమ్మం జిల్లా ఇల్లందు మున్సిపాలిటీ చైర్మన్‌గా వెంకట్ గౌడ్ భార్య గతంలో బాధ్యతలు నిర్వహించి, ప్రజాప్రతినిధిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఇది మడత కుటుంబం ప్రజాసేవ పట్ల ఎంత నిబద్ధంగా ఉందో చెప్పే ఉదాహరణగా నిలుస్తోంది. వెంకట్ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి ఆది నుండే నమ్మకస్తుడిగా కొనసాగుతున్నారు. యువజన కాంగ్రెస్ నాయకుడిగా అనేక ఉద్యమాల్లో పాల్గొని, పార్టీ బలోపేతం కోసం కష్టపడ్డారు. పదవులు కన్నా సిద్ధాంతాలకే ప్రాధాన్యం ఇచ్చే నాయకుడిగా ఆయనకు పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఎత్తులు, దిగువలు ఎదురైనా వెనక్కి తగ్గకుండా, ప్రజల మధ్యనే ఉండి రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించడం ఆయన రాజకీయ పరిపక్వతకు నిదర్శమన్నారు.

## రంగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన పరుపాటి

ప్రజాపక్షం/రాయపర్తి:మండలంలోని జగన్నాథపల్లి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు బద్దం రంగారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన చిత్రపటానికి ఆదివారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌టి యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధులు లేతాకుల మధుకర్‌రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, కోల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రగతి రథసారథులు సర్పంచులే



ప్రజాపక్షం/సంగెం:గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో, ప్రభుత్వ పథకాలను ప్రజల చెంతకు చేర్చడంలో సర్పంచ్‌ల పాత్రే అత్యంత కీలకమని హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత అన్నారు. వరంగల్ జిల్లా సంగెం మండలంలో ఆదివారం ఆమె సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ఎల్గూర్ రంగంపేట గ్రామంలో.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీజేపీ తరపున గెలుపొందిన నూతన సర్పంచులను ఆమె శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మానించారు.
ప్రజలకు అందుబాటులో ఉండే వారికే పట్టంతో సందర్భంగా జరిగిన సమావేశంలో మాధవీలత మాట్లాడుతూ.. గ్రామ సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమించే వ్యక్తి గ్రామ సర్పంచ్ అని కొనియాడారు. రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత సర్పంచ్‌లపై ఉందన్నారు. ప్రతి ఇంటి కష్టాన్ని తమ కష్టంగా భావించి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను, బీజేపీ అభ్యర్థులను గెలిపించుకున్నందుకు గ్రామ ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు ఆమె ఎల్గూర్ రంగంపేట బ్రిడ్జిని పరిశీలించి, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

### ఘనంగా సన్మానం

కార్యక్రమంలో భాగంగా ఎల్గూర్ రంగంపేట సర్పంచ్ బెజ్జంకి శేషాద్రి, పంతిని సర్పంచ్ కన్నయ్య, పసరగొండ సర్పంచ్ కొట్టే శ్రీవాణిరమేష్, కాట్రయాల సర్పంచ్ ఎరుకల రమ్యలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దామెరుప్పుల చంద్రమౌళి (సి.ఎం), రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.